# మొగలిపొదలు

వుడా పార్క్‌కి కొంచెం దగ్గర్లోవున్న బస్‌స్టాప్ అది. ఆ స్టాప్‌కి ఆనుకొని ప్రక్కగా ఓ పాన్‌షాప్. ఆ పాన్‌షాప్ దగ్గర నిల్చుని మధ్యమధ్యలో సిగరెట్ దమ్ములు కొడుతూ పిచ్చాపాటిగా మాట్లాడుకుంటున్నారు కొందరు కుర్రాళ్ళు. అయితే వాళ్ళు మాత్రం బస్ కోసం వెయిట చేసేవాళ్ళు కాదు. ప్రతీరోజు సాయంత్రపు వేళల్లో అలవాటుగా బాతాఖానీ కొట్టేందుకు అక్కడకొస్తుంటారు.

ఆ బస్‌స్టాప్‌లో ప్రయాణీకులు బస్సుకోసం ఓపిగ్గా నిరీక్షిస్తున్నారు. అప్పుడే దయచేసింది అక్కడికి ఓ మెరుపుతీగ! హాండ్‌బాగ్‌తో, నల్లచీర ధరించివున్న ఆమె, రిస్ట్‌వాచ్ చూసుకుంటూ ఒయ్యారాలొలకబోస్తూ వచ్చి నిల్చుంది. ఆమె రాకతో బస్‌స్టాప్‌లో కొందరి కళ్ళు ఒక్కసారిగా రెపరెపలాడిపోయాయి. అంతేకాదు పాన్‌షాప్ దగ్గరున్న కుర్రాళ్ళ కబుర్లకు కూడా చిన్న బ్రేక్ పడింది!

"టికెట్ లాగుందిరా... టిక్కెట్టేరా!" అంతలోనే ఏదో అర్థమైపోయినట్టు వాళ్ళ మధ్య సన్నని గుసగుసలు.

గుండ్రని బొట్టు, చక్రాల్లాంటి కన్నులు, తేనైన బుగ్గలు, చిన్ని పెదవులు కలిగిన అందమైన వదనం ఆమెది. కొందరు నిర్మోహమాటంగా సూటిగా ఆమె అందచందాలను నఖశిఖపర్యంతం కళ్ళతో కొలిచేస్తుంటే, చూసికూడా చూడనట్టే అపరబ్రహ్మచారుల్లా, బుద్ధిమంతుల్లా నటించేస్తున్నారు మరికొందరు. ఎవరు ఎలా వున్నప్పటికీ పాన్‌షాప్ దగ్గరున్న కుర్రాళ్ళకు మాత్రం ఉప్పొంగినంత ఆనందం. హీరో ఫోజులతో తెగ బాధపడిపోతున్నారు. ఉండలేక ఒకరిద్దరు రెచ్చిపోతున్నారు కూడా. ఇదిలా ఉండగా అదే బాచ్‌లో ఒకడు స్టాప్‌లో నిల్చున్న ఆమెతో ఏదో మాట్లాడెయ్యాలని మెల్లగా అక్కడ నుండి వెళ్ళి, ఆమె ప్రక్కన అటూఇటూ తచ్చాడాడు. పాపం, ఆమె మాత్రం ఆ కుర్రాడి వైపు కనీసం కన్నెత్తి చూడలేదు. అలా ఆమె కొంచెమైనా పట్టించుకోక పోవటంతో మాట్లాడేందుకు సాహసించలేక తన ప్రయత్నాన్ని విరమించుకొని వెళ్ళిపోయాడు.

అదే స్టాప్‌లో నిల్చుని ఎంతసేపట్నుంచో ఆమెనే గమనిస్తున్న మరో యువకుడు ఆ కుర్రాడెళ్ళిన మరుక్షణమే వచ్చాడు. రేబాన్ కళ్ళజోడు, సిన్‌రికో షూ ధరించి, మోడరన్ డ్రెస్సులో ధగా ధగా మెరసిపోతున్న అతడు ఆ స్టాప్‌లో నిల్చున్న ఆ అతివకు చేరువలో నిలబడి బస్సుకోసం నిరీక్షిస్తున్నట్టే ఉండి, మరో రకంగా ఆమెపై చూపును సారించాడు.

అలా నిల్చున్న అతడివైపు అప్రయత్నంగా ఒకసారి చూసిందామె. నిర్మోహమాటంగా చూస్తున్నాడతడు. అతని తీక్షణమైన చూపులు అందమైన ఆమె మోముని పరిశీలించి, శంఖంలావున్న ఆమె మెడమీద నుండి జారి లోనెక్ జాకెట్‌లోనున్న ఎత్తయిన పరువాలను తాకి, అక్కడ కాసేపు నిల్చిపోయిన ఆ చూపులు బలవంతంగా క్రిందకు జారి, జాకెట్టుకి చీర కుచ్చెళ్ళకు మధ్యలో పాయలు పాయలుగా చీలి అందంగా పడిన మడతల మధ్యనున్న తెల్లనైన బొడ్డు భాగాన్ని ముద్దాడి, అలా క్రిందుగా ఎక్కడకో అగాధంలో జారిపోతున్నాయతని చూపులు.

అయినప్పటికీ ఆమె ఏమాత్రమూ సంకోచించలేదు. కారణం ఇలాంటి చూపులు ఆమెకు క్రొత్తకాదు. పైగా అంత ఆశగా చూస్తున్న అతడ్ని ఇంకా క్రొత్త అనుభవాల్లో వున్నవాడిలా అంచనావేసింది. ఎవరైతేనేమి ఉల్లిపొరలాంటి తన షర్ట్ జేబులో వందనోట్లు ఆమెకు దర్శనమిస్తున్నాయి. అందుకే అతడ్ని ఇక పదే పదే చూడనారంభించింది.

ఆమె అతడ్ని చూడటం!

అతడామెను చూడటం!! ఓ అయిదు గడియలు వారిద్దరి మధ్యా ఆ చూపులు ఏవేవో బాసలు చేసుకున్నాయి.

ఇష్టానికి ప్రతీకగా తళుక్కుమంది ఆమె పెదవులపై ఓ మొలక నవ్వు!

అంతే, ఆ యువకుని మనస్సులో కోటి ఉషస్సులు విరిసాయి. ముఖంలో ఏడు రంగుల ఇంద్రధనస్సు! బదులుగా చిన్న నవ్వు విసిరాడు.

'స్వాగతం' అన్నట్లు ఆమె కళ్ళతో సిగ్నల్ ఇచ్చింది.

అంతలోనే ఏదో బస్సు వచ్చి ఆగటంతో ఎక్కే ప్రయత్నంలో హడావిడిగా స్టాప్‌లోనున్న వాళ్ళందరూ తొందర పడుతున్నారు. కాని ఆమె మాత్రం ఆ బస్సు అక్కరలేదన్నట్లు ఆగిపోయింది.

అదే మంచి తరుణమనిపించి ఆ యువకుడు ఆమెతో మాట్లాడేందుకు ముందుకెళ్ళాడు కొద్దిగా ధైర్యం కూడదీసుకొని.

"ఎక్స్‌క్యూజ్ మీ" సౌమ్యంగా అన్నాడు.

అతని పలకరింపుకు చక్రాల్లాంటి ఆమె కన్నులు ఏమిటన్నట్లు చూసాయి.

"ఎక్కడవరకు వెళ్ళాలి మీరు?" అడిగాడు.

"గాజువాక వెళ్ళాలి. నెంబర్ 'టూ' కోసం వెయిట్ చేస్తున్నాను. ఎప్పుడొస్తుందో ఏంటో?" రిస్ట్‌వాచ్ ఒకసారి చూసుకొంది.

"అరే, నెంబర్ టూ ఇంకో గంటవరకూ లేదే!" అన్నాడు.

"అయ్యబాబోయ్, ఇంకో గంటవరకూ లేదా! అంతవరకూ వెయిట్ చెయ్యాలంటే ఎలా?" ఆశ్చర్యం వ్యక్తం చేసి, కొంచెం సంశయంగా అంది.

మాటలను పొడిగించటం వెయ్యాలన్నట్టు—

"మీరు గాజువాకలో వుంటున్నారా?" అడిగాడు.

"లేదండీ, చిన్న పనిమీద బయలుదేరాను."

"తప్పనిసరిగా మీరు... వెళ్ళాలా? కొద్దిగా నసిగాడు.

"ఖచ్చితంగా వెళ్ళాలని ఏమీలేదులెండి!" అతడ్ని చూస్తు అదోరకంగా చిన్ని నవ్వు!

అదే అవకాశంగా తలచి, ఇక ఏమాత్రం సంకోచం లేకుండా మరోమాట ముందుకెళ్ళాడు.

"మీకు అభ్యంతరం లేకపోతే అలా వెళ్ళి పార్క్‌లో మాట్లాడుకుందాం" మెల్లగా అన్నాడు తను.

ఆ మాటకు ఆమె అభ్యంతరం చెప్పలేదు. అంగీకారమే అన్నట్లు పార్కువైపు అడుగు

బర్ల నాగరాజు

వేసింది.

"మొత్తానికి లెగ్గొట్టేసాడురా గురుడు!" పా న్షాప్ దగ్గరున్న కుర్రాళ్ళ బాచ్‌లో నుండి తేలు కుంటూ వచ్చిందో మాట!

ఆ మాట వచ్చిన వైపు. ఓ సారి విసురుగా చూసిందామె.

"భలే మంచి చౌకబేరము..." అని ఒకడు పాడుతూవుంటే వెకిలిగా నవ్వుకుంటున్నారు కొందరు.

"వాళ్ళతో మనకేమిటండి... వెర్రి వెధవలు కామెంట్స్ అలాగే వేస్తారు... మీరేం పట్టించుకో కండి!" అని ఏదో నచ్చజెబుతూ మెల్లగా ఆమెను పార్క్ వైపు నడిపించసాగాడు తను.

"మీ పేరేంటి?" మధ్యలో అడిగింది.

"విశ్వాస్! మీ పేరు?"

"వనజ"

"నైస్ నేమ్, నిజంగా మీ అందానికి తగిన పేరు" అన్నాడు తను.

"పొగుడుతున్నారా?" ఓ చూపు చూస్తూ నవ్వింది.

"నో... నో... రియల్లీ!"

"ఏం కాదులెండి... ఎవ్వరయినా గర్ల్‌ఫ్రెండ్ దొరికిందంటే చాలు మగవాళ్ళ ధోరణే ఇది."

"అంటే నేను మిమ్మల్ని కావాలని పొగుడుతున్నానని అనుకుంటున్నారా?"

"అలా అని కాదు. సహజంగా అది మగవాళ్ళకున్న బుద్ధే అని..." చిలిపిగా వెక్కిరిస్తున్నట్టుంది.

"ఏదయినా వున్నది వున్నట్టు చెప్పడం నా హాబీ—" అన్నాడు విశ్వాస్.

అలా వారిరువురి మధ్యా ఏవేవో మాటలు దొర్లిపోతున్నాయి. అప్పటికే చీకటి సింగారించుకొంది. పార్క్‌లో విద్యుత్ దీపాలు వెలుగుతున్నాయి. రంగురంగుల పూలతోటలు, ఆ తోటల మధ్య కాంతిని పులుముకొని వింత సోయగాలు విరజిమ్ముతూ ఫౌంటెన్లు, చూపర్లను అట్టే ఆకర్షించగల బోట్‌క్లబ్, హిల్‌పార్క్, చిల్డ్రన్స్ పార్క్, ఎన్నెన్నో అందాలు! మాటలతో సాగిపోతున్న వాళ్ళిద్దరికీ దర్శనమిచ్చాయి. ఇలా అవన్నీ తిలకించిన వాళ్ళకు ఓ చక్కటి అనుభూతి కలిగింది.

"లెటజ్ హావ్ ఎ టీ" అంటూ ఆ పార్క్‌లో వున్న 'షెల్స్' రెస్టారెంట్‌లోకి ఆమెను తీసుకెళ్ళాడు. ఇద్దరూ టీ తీసుకున్నారక్కడ. ఆ తరువాత విశ్వాస్ సిగరెట్ ముట్టించుకున్నాడు. పొగని గాల్లోకి సెగలు సెగలుగా వదులుతూ—

"నౌ ఉయార్ గోయింగ్ టు బీచ్... ఓ.కె." అన్నాడు.

అక్కడి నుండి అలా ఆ పార్క్‌కి సమీపములో ఉన్న బీచ్ వైపు బయల్దేరారు ఇద్దరు. అదంతా ఇసుక దిబ్బల్తో కూడుకున్న సువిశాలమైన సముద్ర తీరం. సముద్రంపై దూరాన ఎక్కడోవున్న ఓడల్లోని దీపాలు చక్కగా పేర్చబడిన ఆభరణాల్లా కనిపిస్తుంటే, నింగి నుండి కురుస్తున్న జాబిల్లి వెలుగులకు సముద్రం మెరుస్తుంది. ఉవ్వెత్తున లేచిపడుతున్న అలలు ఘోషతో ముందుకురికి ఒడ్డునున్న రాళ్ళను మీటి సంగీతాలాపన చేస్తున్నాయి. అలాంటి ఆ సముద్ర తీరంలో ఎందరెందరో వ్యక్తులు ఆహ్లాదాన్ని పొందుతున్నారు. ప్రేమ పరాగాలతో ముద్దులు పంచుకొనే జంటలు... కేరింతలు కొట్టే పిల్లా పాపలతో కాలక్షేపం చేస్తున్న తల్లిదండ్రులు... సైట్లు కొట్టే కుర్రకారులు అబ్బాయిలయితేనేం, అమ్మాయిలయితేనేం ఇసుకలో కూర్చొని హాయిగా హస్కు కొడుతున్న వాళ్ళు... ఎన్నోరకాల వాళ్ళు! ఎవరి హడావుడి వాళ్ళది.

ఇసుకలో నడుస్తున్న విశ్వాస్—

"వాటే ప్లజెంట్ ప్లేస్... మీరెప్పుడయినా వచ్చారా?" అడిగాడు.

"ఓసారి వచ్చాను. కానీ, ఇలా బోయ్‌ఫ్రెండ్‌తో మాత్రం కాదు" ఛమత్కారంగా ఆమె అంటుంటే.

"మీరు భలే గమ్మత్తుగా మాట్లాడుతారులెండి" అని బదులిచ్చాడు.

ఇద్దరూ అలా ఆ ప్రశాంత సాగర తీరంలో నడుస్తున్నారు. ఎవ్వరూ మసలని ఒకవైపుకి బయల్దేరారు వాళ్ళు. ఇసుకలో దగ్గర దగ్గరగా నడుస్తుండటం వలన వారిద్దరి తనువులు మెత్తగా తగులుతున్నాయి. మెల్లగా వారిలో కోరికల అల్లరి ప్రారంభమయ్యింది. విశ్వాసం తన కుడిచేయిని ఆమె భుజంపై వేసాడు. వనజ తన ఎడమ చేతితో అతని నడుముని చుట్టేసింది. ఇద్దరూ అతుక్కుపోయి నడుస్తున్నారు. ఏదో తెలియని భయంతో గుండె వేగంగా కొట్టుకుంటుంటే మెల్లగా నడుస్తున్న వనజ, మత్తెక్కిపోతున్నట్లు అతన్ని మెచ్చుకోలుగా.

"ఐ లైక్ యు విశ్వాస్" అంది.

"ఈజిట్" ప్రక్కగా నడుస్తున్న ఆమెను ఒక్కసారిగా తనవైపు తిప్పి సున్నితమైన ఆమె వదనాన్ని తన చేతులలోకి తీసుకొని మెల్లగా లాగి ఆత్రంగా ఆమె పెదవుల పైకి వంగి తియ్యనైన ముద్ర గాఢంగా వేసాడు.

ఒక్క క్షణం పాటు తన అధరామృతాన్ని తు


అలా పరువాలను మీటి, వె
వెచ్చనైన స్పర్శ ఆమె శరీరంలో
పరవశంతో కరిగిపోతూ అతనికి మ

మ్మెదలా చుంబించిన అతడ్ని పరవశంతో అల్లుకుపోయింది వనజ.

కోర్కెతో విశ్వాసం గుండె వేడెక్కి బరువైపోతుంటే మస్తిష్కంలో ఏవేవో ఆలోచనలు అతడ్ని తొందరచేసాయి. ఒకసారి ఆ ప్రాంతాన్నంతటిని కలయజూసాడు.

వాళ్ళకు అతి చేరువలో ఇసుక దిబ్బల్ని పెనవేసుకుని గుబురెక్కిన మొగలి పొదలు దర్శనమిస్తున్నాయి.

ఆమె నడుముని ఆత్రంగా పట్టుకొని ఆ పొదల వైపుగా మెల్లగా నడిపించుకొని వెళ్ళి, ఎవరూ గమనించలేనటువంటి ఓ చక్కనైన మొగలి పొదలోకి ఆమెను చేర్చసాగాడు. బాగా చీకటి ఆవరించి వున్న ఆ పొదలో ఒకరకమైన స్తబ్దత! ఆ స్తబ్ధతను ఛేధిస్తూ పొదల్లో నుండి కీచురాళ్ళ చప్పుళ్ళు! ఒక వైపు నుండి హోరుమని వినిపిస్తున్న సముద్ర ఘోష!



> సవరించసాగింది మరో చేయి. ఆ
> ణువణువును స్పందింపజేస్తూంటే
> గట్టిగా అల్లుకుపోయిందామె.


"ఇక్కడికి ఎవరూ రారు కదా" ఏదో తెలియని భయం కొట్టొచ్చినట్టుంది ఆమెలో.

"ఎవరూ వుండరనే ఇక్కడకు తీసుకొచ్చాను. ఇలాంటి చోట మనం ఎంతవరకైనా వుండిపోవచ్చు" అన్నాడతను.

"అబ్బా... ఎంత ఆశ, మీ మాటలు చూస్తుంటే వన్నిక్కడ తెల్లవారేవరకూ వుంచేస్తారులా వుంది" కైపుగా అతని గుండెపై ముఖం వాల్చింది.

"మీరుండాలేగాని అది మాత్రం ష్యూర్" గుండెపై వాల్చిన ఆమె ముఖాన్ని తన రెండు చేతులతో మెల్లగా పైకెత్తి, ఊరట కలిగి ఆతృతతో వణికిపోతున్న తన రెండు పెదవుల్ని ఆమె పెదవులతో కలిపేసాడు. అంతే వారిద్దరి మధ్యా శృంగార ఘోష మొదలయ్యింది. తాపంతో వేడి పెరిగిపోతుంటే రెండు తనువులకీ మధ్య అంతవరకూ అడ్డు తెరలుగా నిల్చిన వలువలు, తెలియకుండానే ఒక్కొక్కటే మెల్లగా జారిపోయాయి. ఆబగా అతని పెదవులు ఆమె మోముపై కదలాడసాగాయి. చెక్కిళ్ళను పలుకరించి, చుబుకాన్ని పరామర్శించి ఆపై ఆ అధరపు మధువుల్ని అందుకొని కాంక్షగా కాసేపు ఆ పెదవులు అక్కడే అతుక్కుపోయాయి. సుతిమెత్తని ఆమె నగ్నత్వంపై అల్లరిగా కదలాడాయి అతని వేళ్ళు. నడుముని చుట్టిన ఓ చేయి జఘన సంపదను పదే పదే కవ్విస్తుంటే, వెన్నుని నిమిరి, ఆపై బాహుమూలాలను తడుముతూ అలా పరువాలను మీటి వెచ్చగా సవరించసాగింది మరో చేయి. ఆ వెచ్చనైన స్పర్శలతో ఆమె శరీరంలో అణువణువును స్పందింపజేస్తుంటే, పరవశంతో కరిగిపోతూ అతనికి మరింత గట్టిగా అల్లుకుపోయిందామె. అలా ఉద్రేకంగా సాగిపోతున్న వాళ్ళిద్దరూ ఏదో తెలియని సుఖం కోసం తొందరపడుతూ అలా క్రిందకు ఒరిగిపోయారు.

చిన్న చిన్న పత్రాలతో నేలపై అల్లుకొని విస్తరించివున్న పచ్చనైన పొదు ప్రకృతి కల్పించిన పట్టుపరుపులా ఆ క్షణాల్లో వాళ్ళిద్దరికి తోడ్పడింది. వేడి వేడి ఉచ్ఛ్వాస నిశ్వాసాలతో ఎక్కడో ఆనందపుటంచులను అందుకొనే ప్రయత్నంలో ఒక్కటైపోయిన ఆ రెండు తనువుల్ని మిన్నంటి వెలిగిపోతున్న చంద్రుడు తన వాడైన కాంతిరేఖలతో మొగలిరేకుల సందుల్లో నుండి చూడబోతుంటే ఓ నల్లని మేఘం చంద్రుడ్ని శాసించినట్లు అడ్డుపడింది.



గంట తరువాత—

ఓ సన్నని కాంతి చీకటిని చీల్చుకొని మొగలి పొదలపై పడి తెల్లగా మెరసింది. అటూ ఇటూ పొర్లుతూ మొగలి పొదల్ని అనుసరిస్తూ ఆ కాంతి సర్సారి వెళ్ళి పొదలో వివస్త్రలుగా కూర్చొని విరామంగా ఏవేవో కబుర్లు చెప్పుకుంటున్న విశ్వాస్, వనజలపై పడి, పట్టి పట్టి పరిశీలించినట్టు ఆ కాంతి ఓ రెండు సార్లు చిందులు తొక్కి ఆరిపోయింది.

అలా జరిగిందో లేదో ఒక్కసారిగా ఫలించి, ఆతృతగా ప్రక్కనున్న బట్టలను అందుకొని ధరించే ప్రయత్నంలో తొందరపడ్డారు వాళ్ళు.

అంతలోనే ఓ ఇద్దరు వ్యక్తులు వాళ్ళున్నటువంటి పొదకు దగ్గరగా వచ్చి నిలబడ్డారు. చీకట్లో మసగ్గా కనబడుతున్న వాళ్ళిద్దరిలో ఒకడు టార్చ్ ముఖాలపై వెలిగించి.

"ఎవరయ్యా మీరు...? ఏం చేస్తున్నారిక్కడ?" బిగ్గరగా అడిగాడు.

ఆ వచ్చింది పోలీసులేమోనన్న ఆలోచనలతో విశ్వాసలో భయం ఆవహించి, ఏంచేయాలో తెలియని పరిస్థితిలో అతనిలో సన్నని ఒణుకు ప్రారంభమయ్యింది. తొందరలో సగం సగం ధరించిన జాకెట్, లంగాతో వనజ అప్పటికే అతని వెనుక చేరి భయంతో చూస్తుంది.

"మిమ్మల్నే అడుగుతుంది. ఎవరు మీరు?" మరలా ప్రశ్నించాడా వ్యక్తి.

ధైర్యం సన్నగిల్లి ఏం చెప్పాల్లో తెలియని సంధిగ్ధావస్థలో వాళ్ళకు నోరు పెగల్లేదు. స్థాణువుల్లా వుండిపోయారు.

సమాధానం రాకపోయేసరికి ఆ ఇద్దరు వ్యక్తులు వడివడిగా మరింత ముందుకొచ్చేశారు. టార్చ్ పట్టుకున్నవాడు విశ్వాసం వెనుక నక్కివున్న వనజ దగ్గరకెళ్ళి మరోసారి టార్చ్ వెలిగించి ఆమె ముఖాన్ని ఒకసారి తేరిపార చూసి—

"నంబరేరా బ్రదర్" అన్నాడు.

"నంబర్సే కాకపోతే ఇక్కడికి మొగుడు పెళ్ళాలొస్తార్రేట్రా? ఏరా... ఎక్కడ్నుంచి పట్టుకొచ్చావు దీన్ని? బొత్తిగా మర్యాద, సంస్కారం లేకుండా మాట్లాడాడు ఆ ప్రక్కనున్న మరొకడు.

"ఈవిడ నాకు కాబోయే ...... భా..." ధైర్యం కూడదీసుకొని సన్నగిల్లిన సమాధానం ఇవ్వ

పోతుంటే, కొట్టబోయినట్టు చెయ్యెత్తి "నోర్ముయ్ బే దొంగనాకొడకా, దొరికిపోయిన ప్రతీనాకొడుకు ఇలాగే చెబుతాడు. నిజం చెప్పు ఎక్కడ్నుంచి తెచ్చావ్?"

"అది కాదండి... ఈవిడ్ని నేను పెళ్ళి..."

"నోర్ముయ్యరా... పోలీసోళ్ళకే కహానీ కొడదామనుకుంటున్నావేటి? ఏది ఏ రంగో మాకు బాగా తెలుసు. ముందు స్టేషన్‌కి నడవండి. అక్కడ చెప్పుకుందురు మీ గోడు" అని గట్టిగా హెచ్చరించాడు.

అంతవరకూ అసలు పోలీసుల్లా కారా అని మనసులో కొద్దిగా పీకుతున్నప్పటికీ ఆ మాటలు ధోరణి చూసాక వాళ్ళు ఖచ్చితంగా మఫ్టీలోనున్న పోలీసులని స్పష్టమయ్యింది విశ్వాస్‌కి. ఇక నిజం చెప్పకపోతే వాళ్ళు వేసే రాద్ధాంతానికి పరువు మర్యాదలు కోల్పోక తప్పదని నిజం చెప్పటమే మంచిదనుకున్నాడు.

"బస్టాప్‌లో కలిస్తే తీసుకొచ్చాను సార్!"

"అద్గది అలారా దార్లోకి. పోలీస్టేషన్ అంటే గాని రూట్లోకి వచ్చావుకాదు."

"ఇంకా వీళ్ళతో ఇక్కడెందుకు బ్రదర్, టైమ్ వేస్ట్... స్టేషన్‌కి హాండోవర్ చేసేద్దాం పదా..." ప్రక్కనున్న కానిస్టేబుల్ తొందర చేసాడు.

"సార్... సార్! కొద్దిగా ఆలోచించండి సార్...!"

"ఏమిటయ్యా ఆలోచించాలి. అసలే ఈ మధ్య కేసులు తేవటం లేదని అవతల మా ఎస్.ఐ. గారు మండిపడిపోతున్నారు."

"సార్... ఇంకెప్పుడు మళ్ళీ ఇలాంటి పని చెయ్యం సార్!" అతడు బ్రతిమలాడటం మాత్రం ఆపలేదు.

ఒక్క గడియ ఏదో ఆలోచించినట్టు ఆగి—

"బ్రదర్, అయితే ఏం చేద్దామంటావ్" అన్నాడు.

"ఇంకా ముసుగులో గుద్దులాటెందుకు? వీడ్ని ప్రక్కకు తీసుకెళ్ళి మన మంచి చెడ్డలు చూడు మరి! దీని సంగతి నేను చూస్తాను" అని విశ్వాస్‌ని ప్రక్కకు లాగి పంపించాడు.

వనజ మాత్రం అచేతనురాలుగా మిగిలిపోయిందక్కడ. ఒంటరిగా మిగిలిపోయిన ఆమె నిస్సహాయతను ఆసరా చేసుకొని ఆ కానిస్టేబుల్ ఆమె దగ్గరకు చొరవగా వెళ్ళి.

"ఎందుకలా బెదిరిపోతావు? నిన్ను స్టేషన్‌కి తీసుకెళ్ళం గానీ, నువ్వు మాత్రం మాకు చెయ్యవలసిందేదో చేసెయ్ చాలు!" అని ఆమె భుజంపై చేయి వేసి తట్టాడు.



మాట్లాడుతుంది

పానకాలు: మా మేక ఇంగ్లీషులో మాట్లాడుతుంది తెలుసా?

అమాయకరావు: ఎలా సాధ్యం?

పానకాలు: ఏప్రిల్ నెల తరువాత వచ్చే నెల ఏమిటి అంటే "మే" అని సమాధానం ఇస్తుంది మరి.

— డా: ఆర్. విజయకుమార్, రెడ్డిపాలెం.

పోలీసుల బంధనంలో పడకుండా వుండాలే కాని, పడ్డాక తప్పించుకోవడం ఎంత కష్టతరమో గతంలో ఆమెకు తెలియనిదేమీ కాదు. ఇక అలాంటి పరిస్థితిలో వాళ్ళు చెప్పింది చేయటమే శ్రేయస్కరమనిపించిందామెకు. అందుకే మౌనంగా ఉండిపోయింది.

అదే అంగీకారంగా తలచి అతడామెను భుజాన్ని పట్టి చటాలున లాక్కున్నాడు. ఒక్కసారిగా తూలి అతడి కౌగిట్లో వాలిపోయిందామె. ఆకలితో ఆవురావురమని పోతున్నవాడికి పుష్టిగా ఆహారం దొరికినంత ఆనందంగా ఆమె మేని వంపుసొంపులను ఆబగా తడిమేయసాగాడు. మెల్లగా క్రిందకు ఒరిగిపోయిందామె. ఆమెనంటిపెట్టుకొని అతడు కూడా ఒరిగిపోయాడు. ఒకరి నొకరు అల్లుకపోయే ప్రయత్నంలో కొన్ని క్షణాలు!! ఆమె శరీరం అతని చేతలకు పూర్తిగా నలిగిపోయింది. ఏదో అమరసుఖాన్ని అందుకొనే ప్రయత్నంలో కట్టలు తెంచుకొని పెల్లుబికిన తన ఆవేశం ఒక్కసారిగా చల్లారిపోయింది.

మెల్లగా లేచాడు అతను. బట్టలు సర్దుకొని వస్తుంటే రెండవ ఆఫర్ కోసం సిద్ధంగా ఉన్న మరొకడు.

"ఏటి బ్రదర్, ఫరవాలేదంటావా?" అన్నాడు.

"ఆ... ఫరవాలేదులే! అది సరేగాని ఇంతకీ ఎంత చదివించాడా గురుడు?" అడిగాడు.

"ఓ పార్లమెంటు భవనం ఇచ్చిపోయాడు. నువ్వుండు మరి, మన పని చూసుకొని వస్తాను" అని సంతోషంగా వెళ్ళాడు.

అతనితో కొన్ని క్షణాలు భారంగా గడిచిపోయాయి.

పూర్తిగా ఆమె ఒళ్ళు హూనమైపోయింది. శక్తి సన్నగిల్లిపోతే లేని ఓపికను తెచ్చుకుంటూ చిరాకుగా లేచిందామె. చెదరిపోయిన కురుల్ని సవరించుకొని బట్టలు కట్టుకోవటంలో కాస్త తొందర పడుతూ ఉంది.

సిగరెట్లు ముట్టించుకొని రిలాక్స్‌గా పొగల్ని వదులుతూ, "ఇదిగో ఇలా రావటం అంత మంచిది కాదు. మేం కాబట్టి విడిచిపెట్టేసాం! మరింకెవడయినా అయితే వదిలి పెట్టకపోను. మళ్ళీ ఎప్పుడూ రాకండి వస్తాం!" అని అధికార పూర్వకంగా ఒకసారి హెచ్చరించి, ఆమెను ఒంటరిగా అలా వదిలేసి బయలుదేరిపోయారు వాళ్ళు.

అప్పటికి చాలా రాత్రి మించిపోయింది. వాళ్ళిద్దరూ రోడ్డు చేరుకున్నారు. మనుష్యుల హడావుడి ఎక్కడా లేదు. అంతా సద్దుమణిగి నిశ్శబ్దంగా వుంది. విశ్వాసం ఓ ప్రక్క నుండి నవ్వుకుంటూ వాళ్ళకు ఎదురు వచ్చి—

"భలే యాక్ట్ చేసావురా... సీను రక్తికట్టేసింది" ఆనందాన్ని పట్టలేకపోయాడు.

"ఎంతయినా హీరో వేషం నీదేకదరా!" ఒకడు బదులిచ్చాడు.

"ఇంతకీ హీరోయిన్ ఎటువెళ్ళిపోయినట్లు?" అడిగాడు విశ్వాస్.

"ఏమో, మా సీన్స్ మేం చేసేసి వచ్చేసాం అంతే" మరొకడన్నాడు.

దూరాన 'జంయ్ ... మంటూ ఏదో చిన్న శబ్దం! ఒక వాన్ అటు వైపుగా వస్తున్నట్టనిపించింది. అంతలోనే ఏదో అనుమానం తలెత్తినట్టు ముగ్గురూ అటు వైపు చూసారు.

ఆ వాన్ సరాసరి వాళ్ళ దగ్గరకొచ్చి ఆగింది. వాళ్ళూహించినట్టు అందులో ఖాకీలు దర్శనమిచ్చాయి.

"ఇంత రాత్రప్పుడు ఇక్కడెందుకురా వున్నారు?" వాన్‌లో నుండి బిగ్గరగా ఒక కంఠం ప్రశ్నించింది.

ముగ్గురికి కాళ్ళు, చేతులు ఆడలేదు. గొంతులో తడి ఆరిపోయింది. ఏం చెప్పాలో అంతుబట్టని స్థితిలో "మేం... ఫ్రెండ్స్..." వాళ్ళలో ఒకడి సమాధానం. నసిగినట్టుందా మాట!

అంతే... నాలుగు ఖాకీలు క్రిందకు దిగాయి. కిర్రు కిర్రు మంటూ శబ్దం!

"ఎక్కండి వ్యాన్" ముగ్గురిని తోసుకుంటూ వెళ్ళి వ్యాన్లోకి ఎక్కించారు వాళ్ళు. కిక్కురుమనకుండా వ్యాన్లో కూర్చున్నారు ముగ్గురు స్నేహితులు.

నిశ్శబ్దాన్ని ఛేదించుకొంటూ వ్యాన్ బయలుదేరిపోయింది. ■